రింగ్ రైల్ లైడార్ సర్వే అడ్డగింత

- సమాచారం లేకుండా ఎలా చేస్తారని మండిపాటు
- రీజినల్ రింగ్ రోడ్డుకు భూములివ్వబోమని పులుమామిడి, మాదిరెడ్డిపల్లి రైతుల స్పష్టీకరణ

రింగ్ రైల్ లైడార్ సర్వేను అడ్డుకుంటున్న పలుమామిడి, మాదిరెడ్డిపల్లి గ్రామాల రైతులు

నవాబుపేట, నవంబర్ 9 : రీజినల్ రింగ్ రోడ్డుకు తాము ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వబోమని వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం పులుమామిడి, మాదిరెడ్డిపల్లి గ్రామాల రైతులు స్పష్టం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా శనివారం తమ భూముల్లో ఆర్‌బీ అసోసియేషన్ ఏజెన్సీ కంపెనీ సిబ్బంది చేస్తున్న లైడార్ సర్వేను రైతులు అడ్డుకున్నారు. జీవనాధారమైన భూములను తీసుకుంటే తామెలా బతకాలని మండిపడ్డారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లను కలిసి తమ భూములను ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నదని చెబితే.. తమకు ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేదని వారు పేర్కొంటున్నారని రైతులు తెలిపారు. 'జిల్లా స్థాయి అధికారులకే సమాచారం లేనప్పుడు.. మా భూముల్లోకి వచ్చి ఎందుకు సర్వే చేస్తున్నారు? మిమ్మల్ని ఎవరు పంపించారు? ట్రిపుల్ ఆర్ సర్వే అంటున్నారు? రింగ్ రైల్ సర్వే అంటున్నారు. ఇంతకు మీరు చేస్తున్న సర్వే ఏమిటి?' అని ప్రశ్నించారు.

మాకు ఈ భూమే ఆధారం

మాకు ఈ భూమే ఆధారం. దానిని నమ్ముకునే బతుకున్నాం. మా భూములను ప్రభుత్వం తీసుకుంటే మేము ఎలా బతకాలి? నాకు నాలుగు ఎకరాలు ఉన్నది. దానిని తీసుకుంటే.. దానికి బదులుగా మరో చోట భూమిని ఇచ్చి న్యాయం చేయాలి. రింగ్ రైల్ పట్టా భూముల్లోంచి కాకుండా ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లోంచి వెళ్తే అందరికీ బాగుంటుంది.

-నారాయణ, పులుమామిడి గ్రామం

ఉన్నదే మూడు ఎకరాలు

మా కుటుంబానికి మూడు ఎకరాల భూమే ఆధారం. దానిని రోడ్డు కోసం తీసుకుంటే మేము ఎలా బతకాలి? అధికారులు వచ్చి మా భూముల్లో తిరుగుతుంటే గుండెలు పగులుతున్నాయి. రియల్ వ్యాపారులు, రాజకీయ నేతల భూముల్లోంచి కాకుండా రైతుల భూముల్లోంచే రింగ్ రైల్‌ను ఏర్పాటు చేయాలనుకోవడం భావ్యం కాదు.

-బుచ్చిరెడ్డి, పులుమామిడి గ్రామం

దవాఖానలో కాలం చెల్లిన మందులు

- మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో లభ్యమైన మందులు
- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వచ్చిన సమయంలోనే గుర్తింపు
- మా దృష్టికే రాలేదన్న డీఎంహెచ్‌వో
- నిర్లక్ష్యంపై మండిపడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

మంచిర్యాల, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు మొద్దు నిద్ర వీడటం లేదు. ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంలో వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. మంచిర్యాల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఫుడ్ పాయిజన్‌తో 12 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అదే రోజు రాత్రి స్థానిక ప్రభుత్వ దవాఖానలో చేర్పించి గురువారం ఉదయమే డిశ్చార్జి చేశారు. పూర్తిగా నయం కాకుండానే డిశ్చార్జి చేసినట్టు ఆరోపణలు రాగా, శుక్రవారం ఇద్దరిని మరోసారి స్థానిక ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. ఫుడ్ పాయిజన్ నుంచి విద్యార్థినులు ఇంకా కోలుకోలేదని, నాలుగైదు రోజుల్లో ఇన్‌ఫెక్షన్ తగ్గుతుందని అధికారులు తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటన జరిగిన రోజు నుంచి ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. అక్కడికి వచ్చిన ఓ వ్యక్తి మెడికల్ క్యాంపులోని మందులను పరిశీలించగా, అందులో కాలం చెల్లిన ట్యాబ్లెట్ షీట్ కనిపించింది. వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆ మందులను పక్కన పెట్టండని సూచించినట్టు తెలిసింది. దీనిపై కలెక్టర్ కుమార్ దీపక్, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌ను వివరణ కోరగా.. ఆ మందుల విషయం తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. బ్యాచ్ నంబర్‌ను ట్రాక్ చేసి అవి ఎవరికి ఇచ్చారు? మెడికల్ క్యాంపులో వాటిని పెట్టారా? లేదా అనే వివరాలపై విచారణ జరిపిస్తామని అన్నారు. మెడికల్ క్యాంపులో కాలం చెల్లిన మెడిసిన్ పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మండిపడ్డారు. అధికారులు సీరియస్‌గా తీసుకొని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలోని మెడికల్ క్యాంపులో లభించిన ట్యాబ్లెట్.. ఇది 10వ నెలలోనే ఎక్స్‌పైరీ అయ్యింది

ఓపెన్ వర్సిటీ ఉద్యోగుల మౌన దీక్ష

జేఎన్‌ఏఎఫ్‌ఏకి భూ కేటాయింపులు వ్యతిరేకిస్తూ వర్సిటీలో కొనసాగుతున్న ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పది ఎకరాల భూమిని జేఎన్‌ఏఎఫ్‌ఏకి ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శనివారం ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో మౌనదీక్ష నిర్వహించారు. యూనివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జి వీసీ యూనివర్సిటీకి వచ్చి భూ కేటాయింపు సమస్యను పరిష్కరించాలని కోరారు. జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్, డాక్టర్ రబీంద్రనాథ్ సోలమన్, జేఏసీ సెక్రటరీ జనరల్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్లు పుష్పాచక్రవర్తి, చంద్రకళ, ప్రమీల కేతవత్, శ్రీనివాస్ రజనీకాంత్, రాములు, అవినాష్, కిశోర్, అధ్యాపక, అధ్యాపకేతర, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోసియేషన్, టైమ్‌స్కేల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, సంఘాల నేతలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

యాదగిరిగుట్ట ట్రస్టుబోర్డుకు ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు తరహాలోనే యాదగిరిగుట్ట ఆలయ ట్రస్టుబోర్డు కోసం తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ ఆ శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. బోర్డు ఏర్పాటులో ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు న్యాయశాఖతో సంప్రదించడంతోపాటు ఎండోమెంట్ చట్టంలో సవరణలు, సభ్యుల నియామకం తదితర అంశాలతో సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు. శుక్రవారం యాదాద్రి పర్యటన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి టీటీడీ ట్రస్టు బోర్డు తరహాలోనే యాదగిరిగుట్ట ఆలయానికి బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో దేవాదాయ శాఖ ఏర్పాట్లు ప్రారంభించింది. బోర్డు ఏర్పాటుకు సంబంధించిన సమగ్ర నివేదికను సీఎంకు సమర్పించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు.

బిల్లులు చెల్లించకుంటే

నిరాహార దీక్ష

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ)/ఖైరతాబాద్: ఈ నెలాఖరులోగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రనీల్ చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే డిసెంబర్‌లో ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు బిల్లులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సర్పంచుల్లో 80శాతానికి పైగా బీఆర్ఎస్‌వారే ఉన్నందున సర్కారు కక్ష సాధింపునకు దిగుతున్నదని విమర్శించారు. మరణించిన సర్పంచులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలి: జేఏసీ

సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల జేఏసీ డిమాండ్ చేసింది. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వచ్చే నెల 31లోగా బిల్లులు విడుదల చేయకుంటే రాష్ట్రంలోని 12,769 పంచాయతీల్లో భార్యాపిల్లలతో కలిసి ఆందోళనకు దిగుతామని యాదయ్యగౌడ్ హెచ్చరించారు.

పక్క రాష్ట్రాలకు సోయా

సర్కారు నిర్లక్ష్యం, సవాలక్ష కొర్రీల నడుమ సోయా రైతు వర్రీ అవుతున్నాడు. ఇక్కడ సరైన కేంద్రాల్లేక, ప్రైవేట్‌లో తక్కువ ధరకు అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్నాడు. ఫలితంగా శనివారం కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ నుంచి వాహనాల్లో సోయా బస్తాలను మహారాష్ట్రలోని ఉద్గిర్ మార్కెట్‌కు తరలించారు.
-నిజామాబాద్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మా భూముల జోలికొస్తే ఊరుకోం

తర్నికల్‌లో భూములను దున్నుకున్న రైతులు

నాగర్‌కర్నూల్ జిల్లా తర్నికల్ శివారులోని జాగీర్దార్ భూములను దున్నుతున్న రైతులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 9 : తాము సాగు చేసుకుంటున్న భూముల జోలికి ఎవరైనా వస్తే సహించేది లేదని తర్నికల్ రైతులు హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ పరిసరాల్లో ఉన్న భూముల్లోకి శనివారం గ్రామానికి చెందిన రైతులు వెళ్లారు. రాజేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లేశ్, భానుచందర్, చెన్నయ్య, నబీ, రెడ్యానాయక్, శ్రీశైలంతోపాటు పలువురు ట్రాక్టర్లతో దున్నిచ్చారు. ఇటీవల ఈ భూములు ధరణిలో జాగీర్దారుల పేర్ల పైకి ఎక్కడంతో క్రయవిక్రయాలు జరగడంతో రైతులు టెంట్ వేసుకుని ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో తమ భూముల వద్దకు వస్తే ఉద్యమిస్తామని పలువురు హెచ్చరించారు. జాగీర్దార్ వారసులు నేరుగా వచ్చి తమతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటున్నాం.. వాటికి శిస్తులు చెల్లించాం.. ఇప్పుడు ఎవరో వచ్చి సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటే తామెలా జీవనం సాగించాలని వారు మండిపడుతున్నారు.

కౌలురైతు ఆత్మహత్య

- దిగుబడి లేకపోవడం.. అప్పులు పెరగడంతో మనస్తాపం
- వరంగల్‌లో నాయక్ బలవన్మరణం

వర్ధన్నపేట, నవంబర్ 9: అప్పుల బాధతో కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చంద్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్నాతండాలో చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జగ్నాతండాకు చెందిన బానోత్ మైబూ నాయక్(35) తనుకున్న కొద్దిపాటి పొలంతో పాటు నల్లబెల్లికి చెందిన మరో వ్యక్తి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. సాగుకు ఉపయోగకరంగా ఉంటుందని రెండేండ్ల క్రితం లోన్ ద్వారా ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. దీంతోపాటు పంట పెట్టుబడి పెరగడం, దిగుబడి తగ్గడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. దీనికి తోడు ట్రాక్టర్‌కు చెల్లించాల్సిన వాయిదాలు కూడా చెల్లించకపోవడంతో రెండు నెలలుగా తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ క్రమంలోనే ఈనెల 7న పొలం దగ్గర నుంచి భార్య రజితకు ఫోన్ చేసి ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగుతున్నానని చెప్పడంతో తండావాసులతో కలిసి హుటాహుటిన పొలం వద్దకు వెళ్లే సరికి అప్పటికే మైబూనాయక్ పురుగుల మందుతాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలంటూ రైతులు చేపట్టిన నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

'ఇథనాల్'పై అసెంబ్లీలో పోరాడుతా

- ఫ్యాక్టరీ రద్దు చేసేవరకు అండగా ఉంటామని భరోసా
- ఫ్యాక్స్ ద్వారా సీఎం రేవంత్‌కు లేఖ పంపిన అలంపూర్ ఎమ్మెల్యే
- పెద్ద ధన్వాడలో రైతుల ఆందోళన

రాజోళి, నవంబర్ 9 : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, ఈ విషయమై అసెంబ్లీలో పోరాటం చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట కమిటీ చేపట్టిన నిరసనకు శనివారం ఎమ్మెల్యే పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. విషపూరితమైన కంపెనీలకు అనుమతులిచ్చి పచ్చని పొలాలను ఎడారిగా మారుస్తున్నదని సర్కారుపై మండిపడ్డారు. అనుమతులను రద్దు చేయకపోతే రైతుల ఉసురు తప్పదని హెచ్చరించారు. ఫ్యాక్టరీని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖను ఫ్యాక్స్ ద్వారా పంపినట్టు చెప్పారు. కార్యక్రమంలో రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పరిశ్రమను తరలిస్తే సర్వేకు సహకరిస్తాం

దిలావర్‌పూర్: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను తరలిస్తేనే తాము ప్రభుత్వం చేపట్టే సమగ్ర కుల గణన సర్వేకు సహకరిస్తామని జిల్లా అధికారులకు గ్రామస్థులు తేల్చి చెప్పారు. శనివారం దిలావర్‌పూర్-గుండంపల్లి గ్రామాల్లో జిల్లా అధికారులు సర్వే నిర్వహించారు. ఈ క్రమంలో సర్వేకు సహకరించాలని గ్రామస్థులను కోరగా.. ఇథనాల్ పరిశ్రమను తరలిస్తేనే సహకరిస్తామని తేల్చి చెప్పారు.

21న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

- రాష్ట్రవ్యాప్తంగా 9వేల మందికి శిక్షణ పూర్తి
- కేసీఆర్ హయాంలోనే నోటిఫికేషన్లు, పరీక్షలు, ఫలితాలు
- నియామక పత్రాలు అందించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఈనెల 21న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9 నెలల పాటు 9వేల మందికి పైగా కానిస్టేబుళ్లు తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈనేపథ్యంలో మొదటి దశ శిక్షణ పూర్తి చేసుకున్న సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్ సీపీఎల్, ఐటీఅండ్‌సీ, టీటీవో కానిస్టేబుళ్లకు పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్ హాజరుకానున్నారు. హైదరాబాద్‌లోని రాజాబహదూర్ వెంకట్రామా రెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ సహా.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 పీటీసీ, డీటీసీల్లో ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహించనున్నారు. ఆయా జోన్ల పరిధిలో జరిగే పరేడ్‌కు అడిషనల్ డీజీలు, ఐజీలు, కమిషనరేట్ల పరిధిలో కమిషనర్లు, జిల్లా స్థాయిలోని డీటీసీల్లోని పరేడ్‌కు ఎస్పీలు హాజరుకానున్నట్లు సమాచారం.

కేసీఆర్ హయాంలోనే పరీక్షలు, ఫలితాలు

ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2022 ఏప్రిల్‌లో 16,604 కానిస్టేబుల్, 587 ఎస్సై తత్సమాన ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. వీటిల్లో 587ఎస్సై ఉద్యోగాలకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించి గతేడాది ఆగస్టులోనే నియామకపత్రాలు అందించారు. ఇక కానిస్టేబుల్ తుది ఫలితాలు గతేడాది అక్టోబర్‌లోనే విడుదలయ్యాయి. ట్రాన్స్‌లేషన్ సమస్యపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లడం.. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో తుది ఫలితాలు ఆలస్యమయ్యాయి. ఇటీవల సుప్రీం కోర్టులో టీఎస్ఎల్‌పీఆర్బీ కేసు గెలిచింది. ఇక నియామక పత్రాలు అందించేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. గత ఫిబ్రవరి 14న 13,444 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు కూడా ఆయన నియామక పత్రాలు అందజేసి, వాటిని కూడా తన ఖాతాలో వేసుకున్నారు.

వాణిజ్య

సీనియర్లకు టీసీఎస్ షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 9: దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సీనియర్ ఉద్యోగులకు షాకిచ్చింది. ఖర్చులను నియంత్రించుకోవడంలోభాగంగా సీనియర్ ఉద్యోగులకు అందించనున్న బోనస్‌లో 20 శాతం నుంచి 40 శాతం వరకు కోత విధించింది. అంతక్రితం త్రైమాసికంలో వేరియబుల్ 70 శాతం వరకు పెంచిన సంస్థ..ఆ మరుసటి త్రైమాసికంలో దీంట్లోనూ కోత పెట్టింది. జూలై-సెప్టెంబర్ మధ్యకాలానికిగాను జూనియర్ స్థాయి ఉద్యోగులు వేరియబుల్ అలవెన్స్‌లు అందుకోగా, పలువురు సీనియర్ ఉద్యోగులకు మాత్రం దీంట్లో 40 శాతం వరకు కోత పెట్టినట్లు తెలిసింది. పలు యూనిట్‌లో పని చేస్తున్న ఉద్యోగుల పని తీరు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఆఫీస్ అటెండెన్స్, పనితీరు ఆధారంగా ఉద్యోగికి బోనస్ అందించడం జరుగుతున్నదని, కానీ కొన్ని బిజినెస్ యూనిట్లలో ఉద్యోగుల పనితీరు మెరుగుపడటం లేదని, దీంతో వారికి చెల్లిస్తున్న అదనపు అలవెన్స్‌లను తగ్గించినట్లు తెలిపారు. జూలై మొదటినాటికి 70 శాతం మంది ఉద్యోగులు తిరిగి కార్యాలయాలకు వస్తున్నారని, ప్రతి వారం వీరి సంఖ్య పెరుగుతున్నది. కంపెనీ చట్టప్రకారం కార్యాలయాలకు వచ్చిన వారికి మాత్రమే పలు వేరియబుల్ చెల్లింపులు జరుపుతున్నది.

హీరో కరిజ్మా నయా బైకు

న్యూఢిల్లీ, నవంబర్ 9: హీరో మోటో కార్ప్..స్పోర్ట్ బైకుల పరిమితిని మరింత విస్తరించడానికి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కరిజ్మా 210ను అప్‌గ్రేడ్ చేసి మళ్లీ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. 210 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో తయారు చేసిన ఈ బైకు యువతను ఉద్దేశంలో పెట్టుకొని తీర్చిదిద్దింది. వచ్చే ఏడాది అందుబాటులోకి రానున్న ఈ స్పోర్ట్స్ బైకు ధర రూ.2 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. ఆరు స్పీడ్ గేర్‌బాక్స్ కలిగిన ఈ బైకు పలు మార్పులు చేసింది.

నిధుల సేకరణలో స్టార్టప్‌ల దూకుడు

న్యూఢిల్లీ, నవంబర్ 9: నిధులు ఆకర్షించడంలో దేశీయ స్టార్టప్‌లు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతవారంలో 138 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. వీటిలో మూడు అతిపెద్ద స్టార్టప్‌లు కాగా, మరో 20 ప్రారంభ దశలో ఉన్న స్టార్టప్‌లు. కనీసంగా 25 స్టార్టప్‌లు 138.7 మిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకట్టుకున్నాయని సర్వే వెల్లడించింది. వీటిలో ఫిన్‌టెక్, డీప్‌టెక్ స్టార్టప్‌లు అత్యధికంగా నిధులను ఆకర్షించగా, వీటిలో 50 మిలియన్ డాలర్ల విలువైన రెండు ఒప్పందాలు ఉన్నాయి. దీంట్లో ఫిన్‌టెక్ స్టార్టప్ ఈజీ హోమ్ ఫైనాన్స్ 35 మిలియన్ డాలర్ల నిధులను ఒకేసారి సేకరించింది. అలాగే మోదీఫై 15 మిలియన్ డాలర్లు, సైన్ఎల్ఆర్ 10 మిలియన్ డాలర్లు, గెలాక్సీఐ 10 మిలియన్ డాలర్లు సేకరించాయి. దీంతో ప్రస్తుతేడాది దేశీయ స్టార్టప్‌లు 12.2 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. 2023లో మొత్తంగా సేకరించిన 11 బిలియన్ డాలర్ల కంటే ఇది అధికం.

కిమ్స్ లాభం 121 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 9: రాష్ట్రానికి చెందిన ప్రముఖ హెల్త్‌కేర్ సేవల సంస్థ కిమ్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.121 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.101 కోట్ల కంటే ఇది 20 శాతం అధికమని పేర్కొంది. అలాగే సమీక్షకాలంలో రూ.782 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని ఆర్జించింది.

దివీస్ ల్యాబ్స్ లాభం 510 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 9: దివీస్ ల్యాబ్స్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.510 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.348 కోట్ల లాభంతో పోలిస్తే 46.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 22 శాతం ఎగబాకి రూ.2,338 కోట్లకు చేరుకున్నది.

DIWALI BLOCKBUSTER 2వ వారం
DULQUER SALMAAN
లక్కీ భాస్కర్
VENKY ATLURI
NAGA VAMSI.S - SAI SOUJANYA
A G V PRAKASH KUMAR MUSICAL
దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.30,2.20,5.05,7.50,10.50
సుధ ఎ/సి - శాలిబండ 11.15AM,5.05PM
ఎం.ఆర్ - నారాపల్లి 10.20,1.20,4.25,7.35,10.30
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 10.00,3.50,8.00,11.10
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 10.20,1.35,4.30,7.45,11.00
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,4.20,7.30,10.30PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.45,1.20,4.35,7.50,11.05
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.15,4.30,4.40,7.45,11.00
ఎషియన్‌రాథిక - కాప్రా 10.05,1.45,4.30,7.40,10.40
PVR ఇనోర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,1.20,4.35,7.50,11.05
ఎం.వి.మాల్ - కాచిగూడ 12.15,3.00,6.45,10.00
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,1.15,4.30,7.25,10.35
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
సత్యజిత్‌రే మాల్ - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 10.30,2.00,8.00,11.00
PVR సరిలియా - పంజాగుట్ట 10.05,1.35,4.30,7.45,11.00
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.10,1.15,4.30,7.45,11.00
మీరజ్ సినిమాస్ - బిడిఎల్ 10.30,2.00,8.00,11.10
PVR పివిఆర్ ఎ/సి- ఎర్రమంజిల్ 9.45,1.00,4.15,7.30,10.45
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.30,1.30,4.30,7.40,10.45
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.50,4.50,8.00,11.10
PVR పివిఆర్ - మూసారంబాగ్ 9.45,1.00,4.15,7.30,10.45
మోవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30,4.00,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,7.50,11.00
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 10.00,4.15,7.30,10.45
మోవీటైమ్ ప్లైమ్‌మాల్ - సనత్‌నగర్ 1.15,7.45,10.30PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.00,7.35,10.50
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 10.00,1.15,4.